ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పెద్దపల్లి

జిల్లా వార్తలు

5★

శుక్రవారం 2 ఫిబ్రవరి 2024

పెద్దబొంకూర్‌లో వానరాల బెడద - భయాందోళనలో ప్రజలు 8లో..

నులి పురుగుల నివారణపై అవగాహన కల్పించాలి 8లో..

వికసిత్ భారతే లక్ష్యం..

- కనిపించని ఎన్నికల తాయిలాలు
- ఆదాయ పన్ను మినహాయింపులు లేకపోవడంపై నిరాశ
- రైల్వే కేటాయింపులపై అసంతృప్తి
- కేంద్ర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు




(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

పదేళ్ల ప్రగతిని చెప్పుకుంటూనే వికసిత్ భారత్ ఆవిష్కరించే విధంగా రూపొందించిన కేంద్ర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల తాయిలాలు లేకుండా, ఆదాయ పన్నుల మినహాయింపులు లేకపోవడంపై వేతన జీవులు నిరాశ చెందారు. గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి 47 లక్షల 65 వేల 768 కోట్ల రూపాయలతో పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మార్చిలో గానీ, ఏప్రిల్‌లో గానీ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ఎన్నికల తాయిలాలను ప్రకటిస్తుందని జిల్లా ప్రజలు భావించారు. కానీ అలాంటివేమి బడ్జెట్‌లో కనబడలేదు. ఎలాంటి చమక్కులు లేకుండానే బడ్జెట్ ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దేశవ్యాప్తంగా కొత్తగా 94 విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో ప్రతిపాదనలో ఉన్న బసంత్‌నగర్ ఎయిర్‌పోర్టుపై ఆశలు చిగురిస్తున్నాయి. వ్యవసాయపరంగా ఇప్పటి వరకు రైతులకు నానో యూరియా అందిస్తున్న విధంగానే నానో డీఏపీ కూడా అందిస్తామని ప్రకటించారు. ఉపాధిహామీ పథకానికి గతంలో కంటే బడ్జెట్ పెంచడం గమనార్హం. 85వేల కోట్ల రూపాయలను కేటాయించారు. అలాగే ఆవాస్ యోజన పథకం కింద 3 కోట్ల ఇళ్లు నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లకు కూడా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేయనున్నారు. పీఎం స్వనిధి పథకం కింద మరో 2.3లక్షల మంది చిరువ్యాపారులకు రుణాలు అందజేస్తామని చెప్పడం వీధి వ్యాపారులకు ఊరట కలిగించనున్నది. రైల్వేకు సంబంధించి బడ్జెట్ కేటాయింపుల్లో నిరాశకు గురిచేశాయి. రామగుండం నుంచి మణుగూర్ లైన్‌కు 5 కోట్లు మాత్రమే కేటాయించారు. కాజీపేట నుంచి బల్లార్షా మూడవ విద్యుత్ లైన్ మార్గానికి 350 కోట్లు కేటాయించారు. రైల్వేస్టేషన్లలో సదుపాయాల దృష్ట్యా పెద్దపల్లి జంక్షన్ స్టేషన్‌లో లిఫ్ట్, ఎస్కలేటర్ ప్రస్తావన లేకపోవడంతో ప్రయాణికులు నిరాశకు గురవుతున్నారు. బడ్జెట్‌పై వివిధ పార్టీలకు చెందిన నాయకుల అభిప్రాయాలు వారి మాటల్లోనే..

వికసిత్ భారత్ దిశగా బడ్జెట్

ఎస్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి



వికసిత్ సంకల్ప్ భారత్ దిశగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జె ట్ ఉంది. 2047 నాటికి భారత్ వందేళ్ల పూర్తి చేసు కోనున్నందున అప్పటి వరకు అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్‌ను చేర్చడమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారు. యువకులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా గొప్పలకు వెళ్లకుండా ఓట్ ఆన్ బడ్జెట్ ఉంది. భారత్ దేశ పురో భివృద్ధి దిశగానే బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగు తున్నది. ఇది అందరు మెచ్చే బడ్జెట్.

అన్ని వర్గాలకు ఊతమిచ్చే బడ్జెట్..

జాడి బాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఊత మిచ్చే విధంగా ఉంది. రైతులు, మహిళలు, యువతకు పెద్దపీట వేశారు. రైతులకు ఇప్పటి వరకు అందిస్తున్న నానో యూరి యాతో పాటు నానో డీఏపీ సరఫరా చేయనున్నారు. ప్రధాని ఆవాస్ యోజన పథకం మధ్యతరగతి ప్రజ లకు కూడా సద్వినియోగం కానున్నది. రెండు మా సాల్లో ఎన్నికలు ఉన్నా కూడా తాయిలాలకు వెళ్లకుండా అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్ ఉంది.

సర్వీస్ సెక్టార్లు, ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం కరువు

దాసరి ఉష, బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి



భారత దేశం ఉత్పత్తి రంగం, సర్వీస్ సెక్టార్‌లో ప్రసిద్ధి చెందింది. వారిని ప్రోత్సహించే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు లేకపోవడం వల్ల వ్యవసాయం చేసుకునే రైతులు కష్టాల్లో ఉన్నారు. చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాయితీలు ప్రకటించలేదు. చేనేత రంగాన్ని కాపా డేందుకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వకపోవ డం వల్ల ఆ రంగానికి చెందిన వాళ్లు బాగుపడే అవ కాశాలు కనబడడం లేదు. పేదరికాన్ని నిర్మూలించే విధంగా బడ్జెట్ లేకపోవడం బాధాకరం.

సామాన్యులకు ఒరిగేదేమి లేదు..

తాండ్ర సదానందం, సీపీఐ జిల్లా కార్యదర్శి



కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్యులకు ఒరిగేదేమి లేదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేకూర్చేవిధంగా ఉన్నది. దేశంలో అసంఘటిత కార్మికులు అర్ధాకలితో అలమటిస్తుంటే వారి గురించి పట్టిం చు కున్న దాఖలాలు లేవు. గ్లోబల్ స్కీం పేరుతో దేశ వ్యాప్తంగా మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యింది. జీఎస్టీ పెంపుతో మధ్య తరుగతి కుటుంబాల పరిస్థితి అధోగతి పాలు కానున్నది.

అంతా డొల్లగా ఉంది..

ఊట్ల వరప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకుడు



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ డొల్లగా ఉంది. ఇప్పటికే 18 లక్షల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉండడం ఆందోళన కలిగిస్తున్నది. 2047 నాటికి వందేళ్ల భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దే పరిస్థితి కనిపించడం లేదు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలు కనిపించడం లేదు. వికసిత్ భారత్ అని చెప్పుకునే బీజేపీ చేస్తు న్న ఆర్భాటం తప్ప, ఆచరణ కనిపించడం లేదు. నిత్యావసరాలు, పెట్రో ఉత్పత్తుల తగ్గింపు ప్రస్తావన లేకపోవడం, ఆదాయ పన్ను మినహాయింపు లేక పోవడం నిరాశ పరిచింది.

నిరాశపరిచిన బడ్జెట్..

నల్ల మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిరాశ పరిచింది. అంకెల గారడి తప్ప అభివృద్ధి, సం క్షేమం కనబడడం లేదు. భారత్ వ్యవసాయ దేశం కావడంతో రైతులను ఆదుకునేందుకు ప్రత్యేకించి రైతులకు ప్రకటించిన తాయిలాలు ఏమి లేవు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే అంశాలు లేకపోవడం గమనార్హం. రైల్వే పరంగా కొత్త లైన్ల ఊసు లేదు. వేతన జీవులకు ఆదాయ పన్ను మినహాయింపులు లేవు. అన్ని వర్గాలకు ఆమోద యోగ్యంగా లేదు.

విద్యా రంగానికి పెద్దపీట వేయలేదు..

ఆకుల వివేక్‌స్వామి పటేల్, బీసీ సంఘం నాయకుడు



కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్ద పీట వేయకపోవడం విచారకరం. ఆదాయ పన్నును 8 లక్షల వరకు మినహాయింపు ఇస్తారని అంతా భావించారు. కానీ ఎలాంటి మినహాయింపులు ఇవ్వక పోవడం నిరాశ కలిగించింది. బసంత్ నగర్‌లో విమా నాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనపై బడ్జెట్ కేటాయిం పులు లేవు. రైతులను ఆదుకునే చర్యలు లేకపోగా, ఆటోమొబైల్ రంగాన్ని విస్మరించారు. బడ్జెట్‌లో కొత్తదనం లేకపోగా, ప్రజలను ఆకట్టుకునే విధంగా లేకపోవడం విచారకరం.

నిరాశపరిచిన రైల్వే కేటాయింపులు..

ఫణి శర్మ, సామాజిక కార్యకర్త



కేంద్ర బడ్జెట్‌లో రైల్వే కేటాయింపులు నిరాశ పరిచాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రామగుండం- మణుగూర్ రైల్వేలైన్ నిర్మా ణానికి క్లియరెన్స్ ఇచ్చే విధంగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని భావించాం. కానీ కేవలం 5 కోట్లు మాత్రమే కేటాయించారు. పెద్దపల్లి జంక్షన్ వద్ద కాజీపేట, నిజామాబాద్ లైన్ బైపాస్ లైన్ నిర్మాణం కోసం వెయ్యి రూపాయలే కేటా యించడం విచారకరం. కొత్తగా వందే భారత్ రైళ్లను పెద్దపల్లి మార్గం గుండా వేస్తారని ఆశించాం. కానీ నిరాశే ఎదురయ్యింది. రైల్వే కేటాయింపులు ఆశాజనకంగా లేవు.

జిల్లాకు రూ.30 కోట్ల నిధుల కేటాయింపు

- నియోజకవర్గానికి రూ. 10 కోట్ల చొప్పున మంజూరు

పెద్దపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి కోసం 10కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరుచేస్తామని ఇటీవల ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ప్రకటించిన మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా జిల్లాలోని మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాలకు 10 కోట్ల రూపాయల చొప్పున 30 కోట్లు మంజూరు చేశారు. ఇందులో ఒక్కో నియోజకవర్గంలో 2 కోట్ల రూపాయల నిధులను పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించేందుకు వెచ్చించాలని, ఒక కోటి నిధులను తాగునీటి అవసరాల కోసం, 50 లక్షల నిధులను ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ కోసం వెచ్చించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం వెచ్చించాల్సి ఉంటుంది. ఎమ్మెల్యేలు ఇచ్చే పనులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో మూడు స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నందున ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ నిధులను ప్రత్యేక అభివృద్ధి నిధి పథకం కింద మంజూరు చేసింది. నియోజకవర్గాలకు ప్రత్యేక నిధులను కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలో 525 ఎస్‌డీఎఫ్ పనుల రద్దు

- వాటి విలువ రూ.12-15 కోట్లు ఉంటుందని అంచనా

పెద్దపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో ఎస్‌డీఎఫ్ కింద మంజూరు చేసిన పనుల్లో ఇప్పటి వరకు ఆరంభం కాని 525 పనులను ప్రభుత్వం రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఎస్‌డీఎఫ్ ద్వారా మంజూరుచేసిన నిధులు ఎన్ని, ఎన్ని పనులు చేపట్టారు, ఎన్ని పూర్తయ్యాయి, ఎన్ని ప్రగతిలో ఉన్నాయి, ప్రారంభం కానీ పనులు ఎన్ని, తదితర అంశాలపై వివరాలను పంపించాలని ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో జిల్లాలో 2014-15 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరంలో గత ప్రభుత్వం జిల్లాకు ఎస్‌డీఎఫ్ ద్వారా 1556 పనులకు 50 కోట్ల 96 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరుచేసింది. ఇందులో 2022-23వరకు మంజూరైన పనుల్లో 409 పనులు, 2023-24లో మంజూరు చేసిన పనుల్లో 116పనులు, మొత్తం 525 పనులు చేపట్టలేదని గుర్తించామని సీపీవో గంప రవీందర్ పేర్కొన్నారు. ప్రగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయించేందుకు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ చర్యలు చేపట్టారు. రద్దయిన పనుల విలువ 12నుంచి 15కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని అంచనా. అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, సకాలంలో చేపట్టక పోవడం వల్లనే రద్దు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నిబంధనలకు విరుద్ధంగా హెచ్‌ఎంకు ఇచ్చిన పోస్టింగ్ రద్దు

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

పెద్దపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): 'పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ఆదేశాలు బేఖాతర్' అనే శీర్షికన ఈనెల 31వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా సువర్ణ వినాయక్ అనే ఉపాధ్యాయుడికి రామగిరి మండలం నాగేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇచ్చిన పోస్టింగ్‌ను రద్దు చేసి మంథని మండలం నాగపల్లి ప్రాథమిక పాఠశాలకు పోస్టింగ్ ఇస్తూ జిల్లా విద్యాశాఖాధికారి మాధవి ఉత్తర్వులు జారీ చేశారు. మంథని మండలం కన్నాల ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంగా పనిచేసిన సువర్ణవినాయక్ రెండేళ్ల క్రితం డిప్యూటేషన్‌పై ఎస్‌సీఆర్‌టీఈకి వెళ్లారు. ఇటీవల ప్రభుత్వం ఎస్‌సీఆర్‌టీఈలో పనిచేస్తున్న వారి డిప్యూటేషన్లను రద్దుచేస్తూ వారి జిల్లాలకు పంపించారు. డిప్యూటేషన్‌పై వచ్చే ముందు పనిచేసిన పాఠశాలలో హెచ్‌ఎం పోస్టు ఖాళీలేకుంటే, అదే మండలంలోని మరో పాఠశాలకు పంపించాలని, మండలంలో ఎక్కడ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టు ఖాళీలేని పక్షంలో ప్రత్యామ్నాయంగా సర్దుబాటు చేయాలని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే అందుకు విరుద్ధంగా సువర్ణ వినాయక్‌కు 17 శాతం హెచ్‌ఆర్‌ఏ గల పాఠశాలకు పోస్టింగ్ ఇచ్చారు. ఈ విషయమై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమయ్యింది. స్పందించిన పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధికారులు ముందుగా ఇచ్చిన పోస్టింగును రద్దు చేసి, నిబంధనల ప్రకారం అదే మండలంలోని మరో పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వాలని పేర్కొనడంతో డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

ఎరువుల కొరత తీర్చేందుకు ఆర్‌ఎఫ్‌సీఎల్ కృషి

- సీజీఎం సుధీర్‌కుమార్ ఝా

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1: దేశంలో ఎరువుల కొరత తీర్చే దిశగా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారం పనిచేస్తుందని ఆర్ఎఫ్‌సీఎల్ చాఫ్ జనరల్ మేనేజర్ సుధీర్‌కుమార్ ఝా పేర్కొన్నారు. 2021 జనవరి నెల యూరియా ఉత్పత్తి వివరాలను యాజమాన్యం ప్రకటించింది. జనవరి నెలలో 122489.10 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరిగినట్టు సీజీఎం తెలిపారు. ఉత్పత్తి చేసిన యూరియాలో తెలంగాణకు 50945.58 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 19091.52 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 12120.84 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 5982.30 మెట్రిక్‌టన్నులు, ఛత్తీస్‌గడ్‌కు 20574.54 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 8142.48 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 5631.84 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్టు సీజీఎం సుధీర్‌కుమార్ ఝా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారం ప్రారంభమైందని, 2021 మార్చి 22న కర్మాగారంలో పూర్తిస్థాయి ఉత్పత్తి ప్రారంభమైనట్టు సుధీర్‌కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రస్తుతం ప్లాంట్‌లో ఉత్పత్తి అవుతున్న నీమ్ కోటెడ్ యూరియాను తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మెరుగైన ఉత్పత్తిని సాధించడంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారానికి అన్ని విధాలా సహకరిస్తున్న జిల్లా, రాష్ట్ర యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖకు సీజీఎం సుధీర్‌కుమార్ ఝా కృతజ్ఞతలు తెలిపారు.

నేడు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ స్థాయి సమావేశం

మంథని, ఫిబ్రవరి 1: బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని స్థానిక ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించనున్నట్లు పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు తెలిపారు. కార్యక్రమానికి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేష్‌నేత, జిల్లా అధ్యక్షుడు చందర్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిని-రాకేష్‌లు హాజరవుతున్నట్లు వెల్లడించారు. సమావేశానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రామగుండం సీపీగా తరుణ్‌జోషికి అదనపు బాధ్యతలు

- రెమా రాజేశ్వరి రిలీవ్ కావాలని ఉత్తర్వులు



తరుణ్‌జోషి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1: రామగుండం పోలీస్ కమిషనర్‌గా మల్టీజోన్-1 ఐజీ తరుణ్ జోషికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు గురువారం డీజీపీ రవిగుప్తా ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీగా బదిలీ అయిన కమిషర్ రెమా రాజేశ్వరి వెంటనే బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. రెమా రాజేశ్వరి జనవరి 3న ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు డీఐజీగా బదిలీఅయ్యారు. కానీ రిలీవ్ కాలేదు. ఆమె స్థానంలో ఎవరినీ నియమించకుండా ఐజీ తరుణ్‌జోషీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యే వరకు రెమా రాజేశ్వరిని రామగుండం సీపీగా కొనసాగిస్తారని పోలీస్ వర్గాల్లో ప్రచారం జరిగింది. కానీ ఆమె స్థానంలో ఎవరికి పోస్టింగ్ ఇవ్వకుండా ఆమె రిలీవ్ కావాలని ఆదేశాలు ఇవ్వడం పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ప్రశాంత వాతావరణంలో జాతర జరిగేలా చూడాలి

సుల్తానాబాద్, ఫిబ్రవరి 1 : ప్రశాంతమైన వాతావరణంలో సమ్మక్క-సారలమ్మ జాతర వేడుకలు జరిగేలా సహకరించాలని సుల్తానాబాద్ సీఐ జగదీష్ అన్నారు. గురువారం నీరుకుల్ల సమ్మక్క-సారలమ్మ జాతర పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో అతిపెద్దదిగా పేరుగాంచిన ఈ జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేపట్టాలని, వాగులో నీరు అధికంగా ఉన్న దృష్ట్యా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి, కాబట్టి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు విద్యుత్ సౌకర్యం మంచినీరు వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. జాతర పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని, ఎలాంటి అవకతవకలు జరిగిన తక్షణమే పోలీస్ స్పందిస్తుందని తెలిపారు. జాతరలో నిత్యం సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజేందర్ ఉత్సవ కమిటీ చైర్మన్ నరసయ్యగౌడ్, ఈవో సాయి శంకర్, కమిటీ సభ్యులతోపాటు పలువురు పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో వేధింపులపై ఫిర్యాదు చేయాలి

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 1: పనిచేసే ప్రదేశాలలో వేధింపులకు గురైతే వెంటనే మహిళా వేధింపుల నిరోధక కమిటీకు ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పేర్కొన్నారు. పీవోఎస్‌హెచ్ యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పీవోఎస్‌హెచ్ యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళా సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. మహిళలకు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కమిటీలు ఉన్నాయని, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సీఐ క్రిష్ణ మాట్లాడుతూ షీటీం ద్వారా మహిళలు చేసే ఫిర్యాదుల వివరాలు బయటకి చెప్పమని, మహిళలు పోలీస్‌స్టేషన్‌కు రావాల్సిన అవసరం ఉండదని, తమ ఫిర్యాదును సెల్‌నంబర్ 6303923700కు పంపాలని ఆయన తెలిపారు. అనవసరపు లింకులు ఓపెన్ చేయవద్దని, ఆన్‌లైన్‌లో డబ్బు నష్టపోతే వెంటనే 1930 ఫోన్‌నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్, ఎస్ఐలు రాజేంద్రప్రసాద్, శివాని, కోఆర్డినేటర్ దయ అరుణ, జెండర్ స్పెషలిస్టులు సుచరిత, స్వప్న, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్టు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఫైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 1: గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిల్ల శివారులో పేకాట స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. వన్‌టౌన్, టూటౌన్, రామగుండం పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడిలో 12 మంది పేకాటరాయుళ్లు పట్టుబడగా, కొందరు పారిపోయారు. పట్టుబడిన వారినుంచి 2,60,320 నగదుతోపాటు 10సెల్ ఫోన్లు, మూడు కార్లు, మూడు బైక్‌లు, స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ప్రసాద్‌రావు తెలిపారు.

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసం

- మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏడుగురు కౌన్సిలర్లు



మంత్రి సమక్షంలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



అదనపు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం అందజేస్తున్న కౌన్సిలర్లు

పెద్దపల్లి (ఆంధ్రజ్యోతి), మంథని ఫిబ్రవరి 1 : మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపై 9 మంది వార్డు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రకటించారు. ఈ మేరకు గురువారం అదనపు కలెక్టర్ అరుణశ్రీకి అవిశ్వాస తీర్మానం ప్రతులను అందజేశారు. మంథని మున్సిపాలిటీలో 13 వార్డులు ఉండగా, 11 మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి, ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు కౌన్సిలర్లుగా గెలుపొందారు. చైర్మన్ పదవి బీసీ మహిళకు కేటాయించడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పుట్ట శైలజ చైర్‌పర్సన్‌గా, వైస్‌చైర్మన్‌గా ఆరెపల్లి కుమార్ ఎన్నికయ్యారు. నెలరోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నుంచి మరోసారి శ్రీధర్‌బాబు గెలుపొందగా, జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఓటమి చెందారు. రాష్ట్రంలో మెజారిటీ స్థానాలను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రిగా పగ్గాలు చేపట్టారు. తన ప్రత్యర్థి అయిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ప్రయత్నాలు చేపట్టగా,ఆ అంశం కొలిక్కి రాకపోవడంతో మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. శ్రీధర్‌బాబు మంత్రి అయిన తర్వాతనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు ఆయనను కలిసి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేయగా, వారిని ఆ సమయంలో చేర్చుకోలేదు. మరికొందరు కలిసి వచ్చే వరకు వేచిచూసినట్లుగా తెలుస్తున్నది. గురువారం ఉదయం హైదరాబాద్‌లో వార్డు కౌన్సిలర్లు సీపతి బానయ్య, వడ్లకొండ రవి, కుర్ర లింగయ్య, గుండా విజయలక్ష్మిపాపారావు, కొట్టె పద్మరమేష్, వేముల లక్ష్మిసమ్మయ్య, నక్క నాగేంద్రలు కాంగ్రెస్‌లో చేరగా, వారికి మంత్రి శ్రీధర్‌బాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అక్కడినుంచి వచ్చిన కాంగ్రెస్‌లో చేరిన ఏడుగురు కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్‌కు చెందిన చొప్పకంట్ల హనుమంతు, పెండ్రు రమ సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన నోటీసులను అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ప్రతులను పరిశీలించి పదిహేను రోజుల్లో అవిశ్వాస సమావేశాన్ని నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

కుష్ఠు వ్యాధి నియంత్రణకు చర్యలు : అదనపు కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 1: పక్కా కార్యాచరణతో పనిచేస్తూ కుష్ఠువ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ కుష్ఠు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ, జిల్లాలోని కుష్ఠు రోగుల నిర్ధారణ కోసం జనవరి30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్ఠు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహి స్తున్నామని, ప్రతి వైద్యబృందంలో ఆశ కార్యకర్త సభ్యులుగా ఉంటారని, 2లక్షల 22వేల 97ఇండ్లలో గుర్తింపు క్యాంపెయిన్ జరుగుతుందని పేర్కొన్నారు. కుష్ఠు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహించే సిబ్బందికి అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని, ప్రభుత్వ నిర్దేశిత నమూనాల్లో రిపోర్టులు సకాలంలో సమర్పించాలనిన్నారు వైద్య బృందాలు ఉదయం 10 గంటల నుంచి ఇంటింటికి తిరిగి ఇంటిలో ఉన్న సభ్యులందరినీ ఏమైనా స్పర్శ లేని (మొద్దుబారిన), రాగి రంగులో కనపడే మచ్చలు ఉన్నాయా అని పరిశీలించి, అనుమానిత లక్షణాలను గుర్తించిన వారి జాబితాను స్థానిక వైద్యాధికారికి సిఫార్సు చేస్తారని, స్థానిక వైద్యాధికారి వీరిని పరిశీలించి వారికి కుష్ఠు వ్యాధి సోకినది, లేనిది నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. కుష్ఠు వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని, కుష్ఠు వ్యాధి నియంత్రణపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సూచించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కృపాబాయ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ రవిసింగ్, వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే. రంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి మూడేళ్ల జైలు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 1: దాడి కేసులో ఇద్దరికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 10వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు ఇచ్చారు. సిరిసిల్ల టౌన్ సిఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన రాగుల రాములు అనే వ్యక్తి కుటుంబంపై పాత పగలు మనసులో పెట్టుకొని సిరిగిరి అనిల్, మేకల కమలాకర్, సిరిగిరి యాదగిరి ప్రమీలలు నవంబరు 17, 2013న కర్రలతో రాములపై దాడిచేశారు. ఈ దాడిలో రాములు తీవ్రంగా గాయపడగా సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదుచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సిఎంఎస్ ఎస్సై శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పిపి చెలుముల సందీప్ వాధించారు. నిందితులైన సిరిగిరి అనిల్ , మేకల కమలాకర్‌లకు మెజిస్ట్రేట్ మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 10వేల జరిమానా విధించారని, మిగితా ఇద్దరు మరణించారని సిఐ తెలిపారు.

కవిత్వం సామాజిక చైతన్యానికి చిరునామా

● జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు

తిమ్మాపూర్, ఫిబ్రవరి 1: కవిత్వం, సామాజిక చైతన్యానికి చిరునామా అని జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు అన్నారు. గురువారం ఎల్ఎండి కాలనీలోని జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయుల వృత్తి శిక్షణలో భాగంగా వివిధ రకాలైన సాహిత్య ప్రక్రియలను నేర్చుకోవాలన్నారు. కవిత్వంతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను బయటకు తీయవచ్చన్నారు. కవిత్వం సామాజిక చైతన్యానికి చలనశీలతకు దర్పణం అని, కవితలు రాయడం అలవర్చుకోవాలన్నారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వారాల ఆనంద్ విద్యార్థులకు కవిత్వ కార్యశాలను న్విహించారు. ప్రతి ఒక్కరిలో మానవీయ కోణం దాగి ఉంటుందని అందుకే ప్రతి వారు కవులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే కవిత్వ రచన మెళకువలు నేర్చుకుంటే కవిత్వంపై పట్టు సాధించవచ్చన్నారు. ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులతో కవిత్వం రాయించారు. ఈ సందర్భంగా వారి స్వీయ కవిత్వంతో పాటు వివిధ తెలుగు కవుల కవిత్వాన్ని ఉర్దూ కవి అయిన గుల్జార్ కవిత్వాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య, ఛాత్రోపాధ్యాయులు డాక్టర్ కె శంకర్, జి మహేశ్వర్‌రెడ్డి, గాజుల రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, మంజుల, హబీబ్ ఉర రహమన్, అబ్దుల్ రవుఫ్, ఖయ్యూం, సురేఖ, శ్రీలత పాల్గొన్నారు.

రూ.6,600 పలికిన పత్తి ధర

జమ్మికుంట, ఫిబ్రవరి 1: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,600 పలికింది. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు 92మం ది రైతులు 890క్వింటాళ్ల విడి పత్తి, ఏడుగురు రైతులు 17క్వింటాళ్ల గోనె సం చుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.6,800,కనిష్ఠ ధర రూ.5,200 చెల్లించి కొనుగోళ్లు చేపట్టారు.

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

హుజూరాబాద్, ఫిబ్రవరి 1: హుజూరాబాద్ ప్రాంతంలో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ బొల్లం రమేష్ గురువారం తెలిపారు. గత 15రోజులుగా హుజూరాబాద్, జమ్మికుంట ప్రాంతాల్లో గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటర్ సైకిల్‌పై వచ్చిన ముగ్గురు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నామన్నారు. జమ్మికుంటకు చెందిన గండికోట గనీ, రాములపల్లికి చెందిన అజయ్‌తో పాటు ఓ బాలుడిని అదుపులో కి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్‌లోని అరుకు నుంచి గంజాయిని హుజూరాబాద్ పట్టణానికి చెందిన దుండగుల వెంకటేష్, పరుశరాములు తీసుకొచ్చి తమకు ఇచ్చారని తెలిపారు. వెంకటేష్, పరుశరాములు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ముగ్గురి వద్ద నుంచి 560గ్రాముల ఎండు గంజాయిని, మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

ఆలయంలో చోరీ

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 1: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సద్దిమద్దుల సంఘం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని స్థానికులు తెలిపారు. ఆలయంలోని చొరబడిన దొంగలు హుండీని ధ్వంసం చేసి నగదును అపహరించుకుపోయారు. గురువారం ఉదయం ఆలయంలో పూజలు చేయడం కోసం వెళ్లిన భక్తులకు హుండీ తాళం పగులకొట్టి కనిపించడంలో ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెండు రోజుల కిందట శివాలయం, శ్రీవేణుగోపాలస్వామి బాలాలయంలో చోరీకి యత్నించిన ఘటన మరువక ముందే ఆంజనేయస్వామి ఆలయంలో చోరీకి పాల్పడడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

భారత్‌కు 31 సాయుధ డ్రోన్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి1: వాస్తవాధీన రేఖ వెంబడి చైనాకు చెక్ పెట్టేందుకు.. హిందూ మహాసముద్రంలో పట్టు పెంచుకునేందుకు ఇండియాకు ఎంతగానో ఉపయోగపడే ఎమ్‌క్యూ-9బి ప్రిడేటర్ డ్రోన్లను విక్రయించడానికి అమెరికా ప్రభుత్వం గురువారం ఆమోదం తెలిపింది. ఈ డీల్ కింద 3.99 బిలియన్ డాలర్ల (సుమారు రూ.33వేల కోట్లు) విలువైన 31 డ్రోన్లను అమెరికా సరఫరా చేయనుంది. ఎమ్‌క్యూ-9బి రిమోట్లీ పైలెటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా పిలిచే ఈ సాయుధ డ్రోన్ల కొనుగోలుపై గత జూన్‌లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. ఇందుకు అవసరమైన అనుమతి మంజూరు చేస్తూ అమెరికా కాంగ్రెస్ సర్టిఫికెట్ ఇచ్చిందని డిఫెన్స్ సెక్యూరిటీ కో-ఆపరేషన్ ఏజెన్సీ తాజాగా తెలిపింది. అమెరికా-భారత్ మధ్య వ్యూహాత్మక సంబంధాల బలోపేతంలో భాగంగా ఈ మెగా డ్రోన్‌డీల్ జరిగిందని పేర్కొంది. భారత్ భద్రతను పెంచేందుకు, ఇండో-పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతంలో సుస్థిర, శాంతి, ఆర్థిక ప్రగతిని పెంపొందించేందుకు ఇది ఉపకరిస్తుందని తెలిపింది. మానవరహిత నిఘా విషయంలో భారత్ సామర్థ్యాలు మరింత బలోపేతమవుతాయని అభిప్రాయపడింది. సైన్యం ఆధునికీకరణకు భారత్ కట్టుబడి ఉందని, అందువల్ల వీటిని అందజేయడంలో తమకు ఇబ్బందేమీ లేదని పేర్కొంది. వీటిని హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (హెచ్ఏఎల్ఈ-హేల్)యూఏవీలుగా వ్యవహరిస్తారు. ఈ 31లో 15 డ్రోన్లను సీగార్డియన్ల పేరుతో నేవీకి ఇస్తారు. స్కై గార్డియన్ పేరుతో ఎయిర్‌ఫోర్స్‌కు 8డ్రోన్లు, ల్యాండ్ వర్షన్ పేరుతో ఆర్మీకి మిగతా 8కేటాయిస్తారు. ఖలిస్థాన్ ఉగ్రవాది గురుప్రీత్ సింగ్ పన్నున్ హత్యకు భారత్ కుట్రపన్నుతున్నందున డ్రోన్లఅమ్మకాల ఒప్పందాన్ని అమెరికా నిలిపివేస్తుందంటూ వార్తలువచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఆమోదం లభించింది.

వీసా ఫీజులు భారీగా పెంచిన అమెరికా

వాషింగ్టన్, ఫిబ్రవరి1: అమెరికాకు వచ్చే విదేశీయుల నుంచి వసూలు చేసే నాన్-ఇమిగ్రెంట్ వీసా ఫీజులను బైడెన్ ప్రభుత్వం బుధవారం భారీగా పెంచింది. వీసా ఫీజులను పెంచడం 2016 తర్వాత ఇదే ప్రథమం. ఏప్రిల్1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. భారతీయులకు అత్యంత ఉపయోగకరంగాఉండే హెచ్-1బీ, ఎల్-1, ఈబీ-5 వీసాల రుసుములు గణనీయంగా పెరిగాయి. విదేశాల వృత్తి నిపుణులు అమెరికాలో ఉద్యోగాలు చేయడానికి హెచ్-1బీ వీసాలు ఇస్తారు. ఇందుకు ఉద్దేశించిన ఫారం 1-129 ఫీజు 460డాలర్ల (రూ.38,150)నుంచి 780డాలర్ల (రూ.64,690)కు పెరిగింది. హెచ్-1బీ వీసాల రిజిస్ట్రేషన్ రుసుము 10 డాలర్ల నుంచి 215 డాలర్ల (రూ.17,830)కు పెంచారు. ఈ నిర్ణయం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుంది. బహుళజాతి కంపెనీ ఉద్యోగుల బదిలీకి ఉద్దేశించిన ఎల్-1 వీసాల రుసుములు 460డాలర్ల నుంచి 1,385 డాలర్ల (రూ.1,14,860)కు పెరిగాయి. అమెరికా పౌరులకు ఉద్యోగాలిచ్చే వారికి ఈబీ-5 వీసాలు మంజూరు చేస్తారు. వీటి రుసుములు 3,675డాలర్ల నుంచి 11,160 డాలర్ల (రూ.9,25,510)కు పెరిగాయి. మరికొన్ని రకాల వీసాల ఫీజులు స్వల్పంగా తగ్గాయి.

కాంగ్రెస్ వలలో పడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చేయకండి. సీఎంను కలవాలనుకుంటే సమాచారం ఇచ్చి వెళ్లండి' అని సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. "కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సవాళ్లను ఎదుర్కొనాల్సి ఉంది. రాష్ట్ర ఆదాయం అంతంత మాత్రంగా ఉంది. కనీసం అంచనా వేయకుండానే ఇబ్బడిముబ్బడి హామీలిచ్చారు. అమలు చేయలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఉంటుందా? ఉండదా? అనేది వారి చేతుల్లోనే ఉంది. ప్రతిపక్షంగా సమర్థంగా వ్యవహరిద్దాం. ఏడాది లోపే ప్రజలకు అసలు విషయం తెలుస్తుంది. మనం తొందరపడాల్సిన పనిలేదు. సంయమనం పాటిద్దాం. చక్కగా నిలబడితే చాలు.. వచ్చే ప్రభుత్వం మనదే"నని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలించామని.. ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహం, భయడాల్సిన అవసరం లేదన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించే అంశంపై పార్లమెంటులో నిరసన తెలపాలని ఎంపీలకు సూచించారు. కేంద్ర జల శక్తి శాఖ మంత్రినీ కలవాలని నిర్దేశించారు. లోక్‌సభ ఎన్నికల్లో గట్టిగా పోరాడదామని.. అందరితో చర్చించి, మంచి అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు.

అసాధ్యమని ఆర్బీఐనే చెప్పింది

రూ.36 వేల కోట్ల రైతు రుణమాఫీ అసాధ్యమని, ఏక మొత్తంలో ఇన్ని కోట్లు మాఫీ వీలుకాదని ఆర్బీఐ తెలిపిందని పార్టీ నేతల వద్ద కేసీఆర్ వ్యాఖ్యానించారు. అయినా.. ఏపీలో చెల్లించారు. తెలంగాణలోనూ రుణమాఫీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి రైతాంగాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. "మనం అధికారంలో ఉన్నపుడే కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదు. కాంగ్రెస్ ఉంటే చేస్తుందా? వాళ్లకూ చేయదు. శుక్రవారం తెలంగాణ భవన్‌కు వస్తా. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటా" అని కేసీఆర్ తెలిపారు. కాగా, బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనుసరించాల్సిన తీరుపై అంశాల వారీగా చర్చించారు. కేటీఆర్, పోచారం, హరీశ్‌రావు, తలసాని, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ప్రమాణం

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డ ప్రసాద్ తన



చాంబర్‌లో మధ్యాహ్నం 12.45 గంటలకు ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పోచారం, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో ప్రతిపక్ష నేత చాంబర్‌లో కేసీఆర్ ప్రత్యేక పూజలు చేసి బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. కాగా, ఈ కార్యక్రమాలకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కాలె యాదయ్య, పద్మారావుగౌడ్ హాజరు కాలేదని సమాచారం.

రేవంత్ నేను పాత మిత్రులం!

త్వరలోనే రేవంత్‌ను కలుస్తా: మల్లారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): "నేను రేవంత్‌రెడ్డి పాత మిత్రులం. టీడీపీలో కలిసి పనిచేశాం. ఇప్పుడు ఆయన రాష్ట్ర సీఎం. ఆయనను కలిస్తే తప్పేంటి" అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రేవంత్‌ను త్వరలోనే కలుస్తానని చెప్పారు. కీసర ఆలయంలో నిర్వహించబోయే పూజా కార్యక్రమాలకు ఆహ్వానిస్తానని తెలిపారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. మల్కాజిగిరి ఎంపీ స్థానంలో పోటీ చేయాలని బీఆర్‌ఎస్ అధిష్ఠానం తనను కోరుతోందని చెప్పారు. అయితే, తన కుమారునికి అవకాశం కల్పించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశానన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని చెప్పారు. అయితే, "రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఆ పార్టీ వాళ్లకు షాక్.. అధికారం కోల్పోవడం మాకు షాక్" అని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. కాగా, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం నెమ్మదించిందన్న మల్లారెడ్డి.. త్వరలో గోవాలో రియల్ వ్యాపారం చేస్తానని చెప్పారు. ఇప్పటికే గోవాలో ఓ హోటల్ కొన్నట్లు తెలిపారు.

పాత.. కొత్త స్పీకర్ల కలయిక!



బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 1: ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్లుగా పనిచేసిన, చేస్తున్న ముగ్గురు ఒకచోట కలిశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తరఫున అసెంబ్లీ స్పీకర్‌గా 2014-19 వరకు మధుసూదనా చారి, 2019-23 వరకు పోచారం శ్రీనివాస్‌రెడ్డి కొనసాగారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున 2023 డిసెంబరు నుంచి గడ్డం ప్రసాద్.. స్పీకర్‌గా కొనసాగుతున్నారు. గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వారు ముగ్గురు కలిశారు. ఈ సందర్భంగా ముగ్గురూ కలిసి ఫొటో దిగారు.

టచ్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు.. హైకమాండ్ వద్దనడంతో ఆగాం

» ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

కామారెడ్డి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): "బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పలువురు ఎమ్మెల్యేలు కలవడమే ఇందుకు నిదర్శనం. వారంతా కాంగ్రెస్‌లో చేరే అవకాశాలున్నాయి. అయితే.. హైకమాండ్ ఇప్పుడప్పుడే పార్టీ ఫిరాయింపులు వద్దని చెప్పింది. అందుకే.. ఫిరాయింపులను ప్రోత్సహించడంలేదు" అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన కామారెడ్డిలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఒక్క సీటు కూడా గెలవదన్నారు. కేటీఆర్ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారంటూ షబ్బీర్ అలీ మండిపడ్డారు. "రాష్ట్ర ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఛీ కొట్టినప్పటికీ కేటీఆర్ అహంకారం తగ్గడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకముందే సర్కారును కూల్చేస్తామని, త్వరలోనే ప్రభుత్వం పడిపోతుందంటూ కేటీఆర్ అహంకారపూరిత మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని ఎలా కూలుస్తారో చూస్తాం" అని సవాల్ విసిరారు. పదేళ్లుగా రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ లూటీ చేసిందని ఆరోపించారు. ఓ అధికారి వద్దే రూ.100 కోట్ల అవినీతి సొమ్ము బయటపడడం బీఆర్‌ఎస్ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు.

ఎంపీ టికెట్ ఆశావహులతో గాంధీభవన్‌లో సందడి

కాంగ్రెస్ టికెట్ కోసం 41 మంది దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన ఆశావహులు, వారి అనుచరులతో గాంధీభవన్‌లో గురువారం సందడి నెలకొంది. పార్టీ తరఫున తమకు టికెట్ కేటాయించాలని కోరుతూ 41 మంది అభ్యర్థులు దరఖాస్తులు ఇచ్చారు. బుధవారం ఏడుగురు దరఖాస్తు చేసుకోగా గురువారం 34 మంది పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ దరఖాస్తులను సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి ఖమ్మం పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు చేశారు. అదే నియోజకవర్గం నుంచి తనకు అవకాశం కల్పించాలని పార్టీ సీనియర్ నేత వి.హన్మంతరావు దరఖాస్తు సమర్పించారు. భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ నుంచి ఆకుల లలిత తదితరులు లోక్‌సభ బరిలో నిలిచేందుకు తమకు అవకాశం కల్పించాలని దరఖాస్తులు అందజేశారు. నియోజకవర్గాల వారిగా.. మహబూబాబాద్ 9, నాగర్‌కర్నూల్ 8, వరంగల్ 6, భువనగిరి 6, ఖమ్మం 2, నిజామాబాద్ 3 చొప్పున దరఖాస్తులు అందినట్టు గాంధీభవన్ వర్గాలు పేర్కొన్నాయి.

బడ్జెట్‌లో అందమైన అబద్ధాలు చెప్పారు

» సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్, ఫిబ్రవరి1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌లో అందమైన భాషతో అందమైన అబద్ధాలు చెప్పారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ విమర్శించారు. బడ్జెట్‌లో ఉద్యోగాల ఊసే లేదని, కార్పొరేట్ రంగానికి పెద్దపీట వేశారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే లేదని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ప్రకటించలేదన్నారు. విద్యా రంగానికి 10శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నా విస్మరించారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ అన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేలా బడ్జెట్ ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ విమర్శించారు.

ఇది భ్రమల బడ్జెట్: తమ్మినేని

కేంద్ర బడ్జెట్‌ను కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టే, ప్రజలను భ్రమల్లో పెట్టే బడ్జెట్ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించిన బడ్జెట్ ఇది అని పేర్కొన్నారు.

జనాభా వృద్ధి రేటు సవాళ్లపై కమిటీ

» ఉన్నతాధికారులతో ఏర్పాటు చేయనున్న కేంద్రం
» సంతానోత్పత్తి రేటు తగ్గుతోందంటూ నివేదికలు
» తగినంతగా రీ ప్లేస్‌మెంట్ లేదనే ఆందోళనలు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశంలో జనాభా వృద్ధి రేటులో ఎదురవుతున్న సవాళ్లపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మల తెలిపారు. సంతానోత్పత్తి రేటు భర్తీ స్థాయిల (రీప్లేస్‌మెంట్ రేట్) కంటే పడిపోయినట్లు గణాంకాలు సూచిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశంలో 2011లో చివరిసారిగా జనాభా లెక్కల సేకరణ చేపట్టారు. 2021లో మళ్లీ గణన నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ నేపథ్యంలో వాయిదా వేశారు. ఈ క్రమంలో జనాభాపై సాధికార లెక్కలు లేవు. వృద్ధి రేటు 2.1 నుంచి 2కి తగ్గిందంటూ 2020 నాటి శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్), 2.2 నుంచి 2కు పడిపోయిందంటూ నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) పేర్కొన్నాయి. దీనికి పరిష్కార మార్గాలను కమిటీ సూచించనుంది. జనాభా వేగవంతమైన వృద్ధి, మార్పుల నుంచి ఉత్పన్నమయ్యే సవాళ్లను పరిశీలించనుంది.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు యాభై ఏళ్లు

» భాగ్యనగరం నుంచి వాల్తేరుకు మొదటి రైలు ఇదే
» 1974 ఫిబ్రవరి 1న ప్రారంభమైన ఎక్స్‌ప్రెస్



సికింద్రాబాద్/హైదరాబాద్ సిటీ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గోదావరి ఎక్స్‌ప్రెస్.. ఏపీలోని ఉభయ గోదావరి జిల్లాలతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన రైలు ప్రయాణికులకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రైలు. గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో బెర్తు దొరికిందంటే.. బంగారం బిస్కెట్ దొరికినంతగా విశాఖ ప్రాంతవాసులు ఆనందపడతారంటే అతిశయోక్తికాదు. 1974 ఫిబ్రవరి 1న హైదరాబాద్-విశాఖపట్నం మధ్య ప్రారంభమైన మొట్టమొదటి రైలు ఇది. అంటే ఈ రైలు ప్రవేశపెట్టి గురువారానికి సరిగ్గా యాభై ఏళ్లు పూర్తయ్యాయి. గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రస్తుతం హైదరాబాద్(నాంపల్లి) స్టేషన్ నుంచి సాయంత్రం 5.05గంటలకు బయల్దేరి సికింద్రాబాద్, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, అనకాపల్లి మీదుగా.. విశాఖపట్నానికి చేరుకుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్ధండులైన ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఇది ఎంతో ముఖ్యమైన రైలుగా ఉండేది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు రావాలన్నా, ఇక్కడ్నుంచి స్వస్థలాలకు వెళ్లాలన్నా ఈ రైలులో వెళ్లడాన్ని సౌకర్యవంతంగా భావిస్తారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రజాప్రతినిధులు, అధికారుల తాకిడి కొంత తగ్గినా.. సాధారణ ప్రయాణికుల నుంచి ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. దక్షిణ మధ్యరైల్వే ఆధ్వర్యంలో నడుస్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు మొత్తం 18స్టేషన్లలో ఆగుతుంది. 24 బోగీలతో అతిపొడవైన రైలుగా పేరుగాంచిన ఈ ఎక్స్‌ప్రెస్ 710 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గురువారం సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు రైల్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నాంపల్లి స్టేషన్‌లో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం విశేషం. దక్షిణ మధ్య రైల్వే కూడా ఈ ఎక్స్‌ప్రెస్‌ను సర్వాంగ సుందరంగా అలంకరించింది. ఈ రైలు ఆగే అన్ని స్టేషన్లలో వేడుకలు జరిపారు. 1990లోనే 24 కోచ్‌లతో అతి పెద్ద రైలుగా పేరొందిన గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో 2000 సంవత్సరం నుంచి ఫస్ట్‌క్లాస్ ఏసీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. 1993 నుంచే థర్డ్ ఏసీ కోచ్‌లున్న ఈ రైలు.. దక్షిణ మధ్య రైల్వేలోనే మొదటి ఏసీ కోచ్ ఉన్న ఎక్స్‌ప్రెస్‌గా పేరుగాంచింది. ఈ ఎక్స్‌ప్రెస్‌ను నేరుగా దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ పర్యవేక్షిస్తారంటే దానికి ఉన్న ప్రాముఖ్యత చెప్పనక్కర్లేదు. రైలు నిర్వహణ నుంచి సమయపాలన, పరిశుభ్రత, ఆహార నాణ్యత, ఫిర్యాదులు, ఇతర ఆపరేషన్స్ అన్నీ ప్రతిరోజూ జీఎం టేబుల్ మీద ఉండాల్సిందేనని చెబుతుంటారు.

74 టీఎంసీలు కేటాయించాలి!

గోదావరి-కావేరి అనుసంధానంపై కేంద్రాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గోదావరి-కావేరి అనుసంధానంలో తరలించే 148 టీఎంసీల జలాల్లో 74 టీఎంసీలను తమకు కేటాయించాలని తెలంగాణ కోరింది. నదుల అనుసంధానంలో తెలంగాణకు 45 టీఎంసీలు కేటాయించాలని ప్రతిపాదించారని, అవి సరిపోవని తెలిపింది. పూర్వ నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పలు ప్రాంతాలకు సాగునీటిని అందించాల్సి ఉన్నందున, 74 టీఎంసీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. గోదావరి-కావేరి అనుసంధానంపై తెలంగాణ లేవనెత్తిన అంశాలపై చర్చించడానికి వీలుగా గురువారం జలసౌధలో జాతీయ నీటి అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) హైదరాబాద్ విభాగం చీఫ్ ఇంజనీర్ దేవేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ నుంచి ఈఎన్‌సీ బి.నాగేంద్రరావు, అంతరాష్ట్ర విభాగం చీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. గోదావరి-కావేరి అనుసంధానంతో వివిధ అంశాలపై రాష్ట్ర అధికారులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. కాగా తెలంగాణ అభ్యంతరాలపై మళ్లీ సమావేశం ఉంటుందని ఎన్‌డబ్ల్యూడీఏ స్పష్టం చేసింది. అనుమానాలన్నీ నివృత్తి చేశాకే నదుల అనుసంధానంలో ముందుకెళతామని తెలిపింది.

నేటి నుంచి పంచాయతీల్లో 'ప్రత్యేక' పాలన

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో శుక్రవారం నుంచి పంచాయతీలకు ప్రత్యేక అధికారులు బాధ్యత వహించనున్నారు. ఈ మేరకు గ్రామ ప్రత్యేకాధికారుల నియామకం, బాధ్యతల స్వీకరణ, విధి విధానాలను సూచిస్తూ.. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీఓ, తహశీల్దారు, ఎంపీఓ, డీటీ, ఆర్ఐ, ఇంజినీర్లు, ఎంఈవోలు, ఇతర గెజిటెడ్ స్థాయి అధికారులను గ్రామ ప్రత్యేక అధికారులుగా నియమించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో పదేళ్ల తర్వాత మళ్లీ గ్రామాల్లో ప్రత్యేక పాలన ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించడంతో గురువారం సర్పంచుల వద్ద ఉన్న డిజిటల్ కీలు, చెక్కులు, ఇతర రికార్డులన్నీ సీజ్ చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.

నేడు ఈజీఎస్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటన..?

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): 'గత ప్రభుత్వం పే స్కేల్ ప్రకటిస్తామని హామీ ఇచ్చింది.. అది అమలుకు నోచుకోలేదు.. కొత్త ప్రభుత్వం మా ఆశలు నెరవేరుస్తుందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి నేడు(శుక్రవారం) ఇంద్రవెల్లి సభలో తమ పే స్కేల్ ప్రకటిస్తారని, సంబురాలు జరుపుకొనేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నామని ఈజీఎస్ ఉద్యోగులు ఒక ప్రకటనలో తెలిపారు.

కోర్టు ఆదేశాలిచ్చిన గంటల్లోనే జ్ఞానవాపీ సెల్లార్‌లో పూజలు

» హైకోర్టులో అప్పీలు చేసిన మసీదు కమిటీ

వారాణసి, ఫిబ్రవరి 1: జ్ఞాన్‌వాపీ మసీదు సెల్లార్‌లోని 'వ్యాస్ కీ టెఖానా'లో ఉన్న హిందూ దేవత విగ్రహాలకు పూజలు చేసుకోవచ్చంటూ జిల్లా కోర్టు ఆదేశాలు ఇచ్చిన కొద్ది గంటల్లోనే అక్కడ ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. బుధవారం రాత్రి 10.30 గంటల సమయంలో పూజలు చేసి లక్ష్మీదేవి, వినాయకులకు హారతి ఇచ్చారు. 31 సంవత్సరాల అనంతరం వ్యాస్‌జీ కా టెఖానాను పూజల కోసం తెరిచారని కాశీ విశ్వనాథ మందిర ట్రస్టు అధ్యక్షుడు నాగేంద్ర పాండే తెలిపారు. కాగా, తమకు అప్పీలు వంటి న్యాయ ప్రక్రియకు కూడా అవకాశం ఇవ్వకుండా హిందువులు పూజలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం తగదని పేర్కొంటూ మసీదు కమిటీ గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే తొలుత హైకోర్టులో పిటిషన్ వేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ చెప్పడంతో దాన్ని అమలు చేసింది. అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ సమర్పించి అత్యవసరంగా విచారణ జరపాలని కోరింది.

హేమంత్ సోరెన్‌కు ఒక రోజు కస్టడీ

» 10 రోజుల పాటు ఇవ్వాలన్న ఈడీ వినతిపై నేడు తీర్పు
» రాంచీలో 8.5 ఎకరాలు ఆక్రమించినట్టు కేసు నమోదు

రాంచీ, ఫిబ్రవరి 1: మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను గురువారం ఇక్కడి పీఎంఎల్ఏ ప్రత్యేక కోర్టు ఒక రోజు జ్యుడీషియల్ కస్టడీకి పంపించింది. పోలీసులు ఆయనను ఇక్కడి బీర్సా ముండా సెంట్రల్ జైలుకు తరలించారు. ఆయనను పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలన్న వినతిపై కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించనుంది. ఈడీ బుధవారం ఆయనను ఏడు గంటల పాటు విచారించింది. అనంతరం ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయగా రాత్రి పది గంటల సమయంలో గవర్నర్ హౌస్ వద్ద అరెస్టు చేసింది. కాగా, రాత్రి సమయంలో గవర్నర్ హౌస్ ఆవరణలోనే అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ గురువారం సోరెన్ లాయర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ సమయంలో ఆయన ధరించిన మతపరమైన లాకెట్, రింగ్‌లను తీసివేయాలని ఈడీ అధికారులు కోరగా అందుకు ఆయన నిరాకరించారు. రాంచీలో సోరెన్ 12 చోట్ల 8.5 ఎకరాల విస్తీర్ణంగల స్థలాలను అక్రమంగా కలిగి ఉన్నారంటూ ఈడీ కేసుపెట్టింది. ఈ వ్యవహారంలో నగదు అక్రమ నగదు చలామణి జరిగినట్టు ఆరోపించింది. తొలుత భూమి రికార్డుల నకిలీ పత్రాలను తయారు చేస్తున్నారంటూ రెవెన్యూ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ భాను ప్రతాప్ ప్రసాద్‌పై కేసు నమోదయింది. ఆయన వద్ద 11 ట్రంకు పెట్టెల్లో ఒరిజినల్, నకిలీ దస్తావేజులు, 17 ఒరిజినల్ రిజిస్టర్లు లభించాయి. దీనిపై జరిగిన విచారణలో ఇందులో సోరెన్‌కు సంబంధం ఉందంటూ ప్రసాద్ ఫోన్‌లో లభించిన సమాచారం ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. వాంగ్మూలం నమోదు చేయడానికని పిలిచి ఎలా అరెస్టు చేస్తారని సోరెన్ తరఫున హాజరైన అడ్వకేట్ జనరల్ రాజీవ్ రంజన్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి జరిగిన కుట్ర అని ఆరోపించారు.



జేఎంఎం కూటమి ఎమ్మెల్యేలను తరలించడానికి బేగంపేట విమానాశ్రయం వద్ద సిద్ధంగా ఉన్న బస్సులు

ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చంపయి సోరెన్ గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. హేమంత్ సోరెన్ రాజీనామా చేసిన అనంతరం రాష్ట్రానికి కొత్త సీఎం లేకపోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొని ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి లేకపోవడంతో రాజకీయ సంక్షోభం ముదిరిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న తమ విజ్ఞప్తిని అంగీకరించాలని కోరారు. కాగా, చంపయి సోరెన్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించడంలో గవర్నర్ ఆలస్యం చేయడంతో.. జేఎంఎం-కాంగ్రెస్ కూటమి ఎమ్మెల్యేలను హైదరాబాద్ తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం రెండు చార్టర్డ్ విమానాలను సిద్ధం చేయగా.. సాయంత్రం 6.30 గంటల సమయంలో పొగమంచు ఎక్కువగా ఉండడంతో వాటిని రద్దు చేశారు. 81 మంది సభ్యులున్న ఝార్ఖండ్ అసెంబ్లీలో జేఎంఎం కూటమికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇక మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ మాజీ సీఎం హేమంత్ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌ను విచారించేందుకు సీజేఐ ముగ్గురు న్యాయమూర్తులతో ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. సోరెన్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరపనున్నారు.

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వీరే..

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 1: సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. అందుగులపల్లికి స్పందన, అప్పన్నపేట మధుసూధనచారి, భోజన్నపేట మనిషా రాథోడ్, బొంపల్లి శివప్రసాద్, బ్రాహ్మణపల్లి సాంబయ్య, చీకురాయి వెంకటరమణ, దేవునిపల్లి పుష్పవతి, గోపయ్యపల్లి జ్యోతి, గౌరెడ్డిపేట సువర్చల, గుర్రాంపల్లి రామ్మోహన్, హన్మంతునిపేట నరేష్, కనగర్తి, సురేందర్‌కుమార్, కాపులపల్లి ప్రేమలత, కాసులపల్లికి నవీన్, కొత్తపల్లి రాజ్‌కుమార్, కుర్మపల్లి తిరుపతి, మారేడుగొండ మధు, మూలసాల ఇంతియాజ్, ముత్తారం అనూష, నిమ్మనపల్లి నవీన్‌రావు, నిట్టూరు అలివేణి, పాలితం విజయ్, పెద్దబొంకూరు కమలాకర్, పెద్దకల్వల రాజ్‌కుమార్, రాఘవపూర్ రవిందర్, రాగినేడు సునిత, రాంపల్లి కల్పన, రంగాపూర్ లింగారెడ్డి, సబ్బితం సుదర్శన్, తుర్కలమద్దికుంట రాజులను నియమించారు.

ఎలిగేడు, ఫిబ్రవరి 1 : మండలంలోని 12గ్రామాల స్పెషల్ ఆఫీసర్ల నియామకం జరిగింది. బురహన్‌మియాపేట్ స్పెషల్ ఆఫీసర్‌గా గిర్థవర్ రజిత, ధూళికట్ట ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎలిగేడు స్పెషల్ ఆఫీసర్‌గా తిరుపతిరావు, లాలపల్లి ఏవో ఉమాపతి, లోకపేట సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ముప్పిరితోట ఎంపీవో అనిల్‌రెడ్డి, నారాయణపల్లి సూపరింటెండెంట్ జీవీ మహేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్ ఏఈ యశశ్రీ, శివపల్లి ఎంఈవో కవిత, సుల్తాన్‌పూర్ తహసీల్దార్ స్వర్ణలు ఉన్నారు. కాగా గురువారం స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు స్వీకరించారు.

ధర్మారం, ఫిబ్రవరి 1: సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గురువారం ధర్మారం మండలంలోని 29గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించారు. నందిమేడారం ఏ. రజిత, ధర్మారం శంకర్, బొట్లవనపర్తి పూర్ణిమ., కానంపల్లి రమేష్, బొమ్మారెడ్డిపల్లి కిషోర్, బంజేరుపల్లి ఇమ్రాన్ మొహిద్దిన్, బుచ్చయ్యపల్లి ఎల్లయ్య, చామనపల్లి జయ, దొంగతుర్తి శ్రీనివాస్, ఎర్రగుంటపల్లి రమ్యశ్రీ, గోపాల్‌రావుపేట బ్లాండీనా, కమ్మరీఖాన్‌పేట దేవదాస్, కటికెనపల్లి రాజశేఖర్,ఖిలావనపర్తి ఎండీ ముఫీశియర్ అహ్మద్, కొత్తపల్లి స్వాతి, కొత్తపల్లి న్యూ ప్రశాంత్, కొత్తూర్ శ్రీలేఖ, లంబాడితండ (బి) జీవరాణీ, లంబిడితండ(కె)శ్రీనివాస్, మల్లాపూర్ రాంమోహన్, నర్సింగాపూర్ చాయాదేవి, నర్సింహులపల్లి శ్రీకాంత్, నాయకంపల్లి యుగంధర్ రాజు, నియమితులయ్యారు. అదేవిదంగా పైడిచింతలపల్లి రాహుల్, పత్తిపాక రాజేందర్‌రెడ్డి, పెర్కపల్లి బాలక్రిష్ణ, రచ్చపల్లి స్వాతి, రామయ్యపల్లి మల్లారెడ్డి, సాయంపేట అంజయ్యలను నియమించారు.

పాలకుర్తి, ఫిబ్రవరి 1: సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించారు. జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎంపీవో షబ్బీర్‌పాషా విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. సర్పంచ్‌ల ఆధీనంలో ఉన్న డిజిటల్ కీలు, చెక్కులు, ఇతర రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

రామగిరి, ఫిబ్రవరి 1: సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వం పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఆదివారంపేట్ రాజాబాబు(ఆర్ఐ), బేగంపేట్ రాంచందర్‌రావు(తహసీల్దార్), బుధవారంపేట్ నవీన్(ఏఈవో), చందనాపూర్ ఉమేష్(సూపరిడెంట్),జల్లారం మౌనిక(ఏఈవో), కల్వచర్ల మోహన్‌నాయక్(ఎంఏవో), లద్నాపూర్ శృతి (అసిస్టెంట్ ఇంజనీర్), లొంకకేసారం అరవింద్(ఏఈవో),ముస్త్యాల శారద (సూపర్‌వైజర్, ఐసిడిఎస్),నాగెపల్లి దుర్గాప్రసాద్(వెటర్నరి అసిస్టెంట్ సర్జన్), నవాబ్‌పేట్ రమేశ్(ఎంపీడీవో), పన్నూరు శర్మ(ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), పెద్దంపేట్ రజిత(సూపర్‌వైజర్ ఐసిడిఎస్), రాజాపూర్ సమాత(ఏఎస్‌వో),రత్నాపూర్ భాస్కర్(ఎంపీవో)లు నియమాకం అయ్యారు.

జూలపల్లి, ఫిబ్రవరి 1 : గ్రామాల్లో సర్పంచుల పాలకవర్గాల పదవీకాలం గురువారంతో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. జూలపల్లి ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, బాల్‌రాజ్‌పల్లి మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష, అబ్బాపూర్ పంచాయతిరాజ్ ఏఈ రాజ్‌కుమార్, చీమలపేట్ పంచాయతిరాజ్ సూపరిండెంట్ వాణిశ్రీ, కాచాపూర్ మండలపరిషత్ అభివృద్ధి అధికారి వేనుగోపాల్‌రావు, కీచులాటపల్లి గిర్దావర్ శ్రవంతీ, కోనరావుపేట నాయబ్ తహసీల్దార్ అబుబాకర్, కుమ్మరికుంట మండల పశువైద్యాదికారి అజారొద్దిన్ యూసఫ్, నాగులపల్లి మండల ప్లానింగ్ అధికారి ప్రకాష్‌రెడ్డి, పెద్దాపూర్ తహసీల్దార్ భషిరొద్దిన్, తెలుకుంట మండల పంచాయతీ అధికారి కిరన్, వెంకట్రావ్‌పల్లి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సువిశాల, వడుకాపూర్ జిల్లా వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీనాత్‌లు ప్రత్యేక అధికారులుగా పనిచేయనున్నారు.

ఓదెల, ఫిబ్రవరి 1 : మండలంలోని 22 గ్రామపంచాయతీలకు గురువారం ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. అబ్బిడిపల్లి గ్రామపంచాయతీకి రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ వైశాలిని కేటాయించారు. అలాగే భాయమ్మపల్లికి ఆర్ఐ రాజేందర్, భీమరపల్లికి స్వప్న, గోపరపల్లి మల్లేశం, గూడెం అనిల్‌కుమార్, గుంపుల తహసిల్దార్ యాకయ్య, గుండ్లపల్లి సతీష్, హరిపురం ఉమాదేవి, ఇందుర్తి మౌనికను నియమించారు. అలాగే కనగర్తి విశ్వేశ్వర్,కొలనూర్ మహిపాల్ రెడ్డి, కొమిర కుమారస్వామి,లంబాడి తండా అని సోద్దిన్,మడక ఎంపీ ఓ అబ్దుల్ వాజిద్, నాంసానిపల్లి కిరణ్ కుమార్, ఓదెల జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీయర్ గిరీష్, పిట్టల ఎల్లయ్యపల్లి పద్మ, పొత్కపల్లి ఎంపీడీవో సత్తయ్య, రూపు నారాయణపేట నాగార్జున లను నియమించారు.

ముత్తారం, ఫిబ్రవరి 1: సర్పంచుల పాలన ముగియడంతో ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. అడవిశ్రీరాంపూర్ ఎండీ సమయుద్దిన్, దర్యాపూర్ వేణుమాధవ్, హరిపురం శ్రీధర్, ఇప్పలపల్లి సాయిరాం, కేశనపల్లి అజయ్ కుమార్, ఖమ్మంపల్లి సంధ్య, లక్కారం హారిక, మచ్చపేట వరలక్ష్మి, ముత్తారం రాజేశ్వరి, మైదాంబండా శ్రీనివాస్, పారుపల్లి స్వరూప, పోతారం ప్రణవ్ కుమార్, సీతంపేట ఉదయ్ కుమార్‌లుగా గెజిటెడ్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 1 : ప్రభుత్వం సర్పంచ్ పదవీకాలం ముగియడంతో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల నియమించింది. మండలంలోని అంకంపల్లికి గ్రామపంచాయతీకి రాజు ఏఈఓ, ఆరే పల్లెకు ఎస్ సరోజన హెల్త్‌సూపర్వైజర్, ఆశన్న పల్లెకు స్వాతి ఐసిడిఎస్ సూపర్వైజర్, చిన్నరాత్ పెల్లికి సురేష్ ఎంపీడీవో సూపర్డెంట్, ఇదిలాపూర్ సావిత్రి ఐసిడిఎస్ సూపర్వైజర్, గంగారం జాహెద్ పాషా, ఇప్పలపల్లి రవి పంచాయతీ రాజ్, జాఫర్‌ఖాన్‌పేట రమేష్ ఏఈవో, కిష్టంపేట ధీరజ్ కుమార్ డిప్యూటీ తహసీల్దార్ , కునారం రామ్మోహనచారి ఎంపీడీవో, లక్ష్మీపురం శ్రీనివాసరెడ్డి ఏఈవో, మడిపల్లి ఎమ్‌డి హుసేన్ ఎంపీడీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, మడిపల్లి కాలనీ నరసయ్య ఎఫ్ఎస్‌వో, మల్యాల ప్రవళిక ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మంగపేట సునీత పశువుల డాక్టర్, మీర్జంపేట సురేష్ పశువుల డాక్టర్, మొట్లపల్లి గోవర్ధన్ ఎంపిఓ, పందిళ్ళ శ్రీనివాస్ హెచ్ఈఓ హెల్త్ డిపార్ట్మెంట్, పెద్దంపేట్ పూర్ణచందర్ ఏఈఓ, పెద్దరాతుపల్లి చంద్రకళ సీనియర్ అసిస్టెంట్ రెవిన్యూ, పెగడపల్లి ఎం.ఏ రైపుల్ మైనార్టీ వెల్ఫేర్, కాల్వశ్రీరాంపూర్ నాగయ్య ఎఫ్ఆర్ఓ, తారుపల్లి శ్రవణ్ కుమార్ ఇరిగేషన్ ఏఈ, వెన్నంపల్లి నాగార్జున మండల వ్యవసాయ అధికారులను జీపీ ప్రత్యేక అధికారులుగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

మంథనిరూరల్, ఫిబ్రవరి 1: మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను గురువారం నియమించింది. ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పదివీకాలం ముగియడంతో పరిపాలన నిర్వాహణ కోసం ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన వారిని ప్రత్యేక అధికారులను నియమించారు. అడవిసోమన్‌పల్లికి టీ. రవి, అక్కెపల్లికి డీ. రాజయ్య, ఆరెందకు హనీఫ్ హుస్సేన్, బెస్తపల్లికి డీ. లక్ష్మి, భట్టుపల్లికి జీ. సుధాకర్, బిట్టుపల్లికి కే. అనిత, చిల్లపల్లి ఎం. సురేష్, చిన్నఓదాలకి పీ. మురళీ, దుబ్బపల్లికి రఫీ, ఎక్లాస్‌పూర్ వీ. శ్రీనివాస్‌రావు, గద్దలపల్లికి జీ. సరిత, గాజులపల్లికి ఎం. స్వరూప, గోపాల్‌పూర్‌కు ఎం. శ్రీధర్, గుమ్నూనూరు సోనికిరణ్, గుంజపడుగుకు జే. భాస్కర్, కాకర్లపల్లికి బీ. ఉమాదేవీ, కన్నాలకు హేమలత, ఖానాపూర్‌కు సాయిరాం, ఖాన్‌సాయిపేటకు రాజిరెడ్డి, లక్కేపూర్‌కు శివకుమార్, మైదుపల్లికి కే. అనిత, మల్లారం ఎస్. గిరి, మల్లెపల్లి వీ. త్రివేణి, నాగారంకు జనార్దన్, నగరంపల్లికి మురళీమధు నాగెపల్లికి రమేష్‌బాబు, పోతారంకు పీ. వరుణ, పుట్టపాకకు అనుదీప్, రచ్చపల్లికి రాజ్‌కుమార్, సిరిపురంకు రమేష్, సూరయ్యపల్లికి వంశీ, ఉప్పట్ల పద్మశ్రీ, వెంకటాపూర్ ఎం. శ్రీనివాస్, విలోచవరంకు సీహెచ్. శ్రీకాంత్‌లను ప్రత్యేకాధికారులుగా నియమించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 1: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన గరువారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. హన్మంతునిపేటకు చెందిన గుర్రాల రాజు పెద్దపల్లి వస్తున్న క్రమంలో కూనారం ఎక్స్‌రోడ్డులో కరీంనగర్ నుంచి వస్తున్న లారీ వెనుకాల నుంచి రాజు బైక్‌ను ఢీకొట్టింది. హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి పెళ్లి కాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1: గోదావరిఖని మార్కండేయ కాలనీలో నివాసం ఉండే బాకం చరణ్‌తేజ(24) అనే యువకుడు గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రెండేళ్ల క్రితం చరణ్‌తేజ ఇంజనీరింగ్ పూర్తికాగా పలు సబ్జెక్టుల్లో బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. అప్పటినుంచి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇటీవల అతడి సోదరి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఈ పరిస్థితుల్లో మానసిక ఒత్తిడికి గురై చరణ్‌తేజ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి తండ్రి రవిశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు వన్‌టౌన్ ఎస్సై సమ్మయ్య తెలిపారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

పాలకుర్తి,ఫిబ్రవరి 1: మండలం పరిధిలోని పాలకుర్తి గ్రామంలో అ పార్టి గ్రామశాఖ ఆద్వర్యంలో బుధవారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను పూల మాలాలు,పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మక్కాన్ సతీమణి మనాలి ఠాకూర్, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ గౌడ్, పుట్నూర్ ఎంపిటీసీ గంగాధరి రమేష్‌గౌడ్, నాయకులు మేర్గు అశోక్, దేవనందుల రాజమొగిళి, దుర్గం కుమార్, సంతపురి కనుకయ్య, చిలకాని రాజేశం, బ్రహ్మం తదితరుల పాల్గోన్నారు.

తెలంగాణ ఎన్టీపీసీ రెండో యూనిట్ ట్రయల్‌రన్ షురూ

జ్యోతినగర్, ఫిబ్రవరి 1 : ఎన్టీపీసీకి చెదిన నిర్మాణంలో ఉన్న తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టిఎస్‌టిపిపి) 2వ యూనిట్ ట్రయల్ రన్(ద్యుత్ ఉత్పత్తి) ప్రారంభించారు. 800 మెగావాట్ల సామర్థ్యంగల 2వ యూనిట్‌కు బుధవారం రాత్రి ట్రయల్ రన్ మొదలు పెట్టారు. 72 గంటలపాటు యూనిట్‌లో ట్రయల్ రన్ కొనసాగుతుంది. గురువారం సాయత్రం 2వ యూనిట్‌లో 600 మెగావాట్ల వరకు విజయవంతంగా లోడ్ వేశారు. శనివారం రాత్రివరకు యూనిట్లో 800మెగావాట్ల వరకు లోడ్‌ను పెంచుతారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యుత్ ఉత్పత్తి కొనసాగితే మరో 2, 3 రోజుల్లో ఈ యూనిట్‌కు కమర్షియల్ ఆపరేషన్ డిక్లేర్(సీవోడీ) ప్రకటిస్తారు. 4000మెగావాట్ల ప్రతిపాదిత టీఎస్‌టీపీపీ ప్రాజెక్టులో మొదటి దశలో 1600 మెగావాట్ల(800 మెగావాట్ల 2 యూనిట్లు)ను నెలకొల్పారు. మొదటి యూనిట్‌ను గత ఏడాది ఆగస్టు 23న కమర్షియల్ ఆపరేషన్ డిక్లేర్ ప్రకటించారు. ఈక్రమంలో 2వ యూనిట్‌కు సంబంధించి అన్ని పరీక్షలు పూర్తిచేసి బుధవారం రాత్రి ట్రయల్ రన్ ప్రారంభించారు. రెండో స్టేజ్‌లో మరో 3యూనిట్లు(2400 మెగావాట్లు) నిర్మించాల్సి ఉంది.

నేటి నుంచి సుందరకాండ పారాయణం

మంథని, ఫిబ్రవరి 1: మున్సిపల్ పరిధిలోని బోయినపేట గ్రామంలోని శ్రీభలవీర హనుమాన్ దేవాలయంలో ఈనెల 2వ తేదీ నుంచి 4వతేదీ వరకు సుందరకాండ పారాయణ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించనున్నారు. సుందరకాండ పారాయణంతో పాటు మన్యూసూక్త జపము, అష్టోత్తర శత కలశ కార్యక్రమం శాస్త్రవేత్తంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 1 : ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అహర్నిషలు కష్టపడి చదివి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య కోరారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో మోటివేషనల్ స్పీకర్లు చాట్ల ఆగయ్య, ఎస్. పురుషోత్తంలతో కలిసి ఎస్ఎస్‌సి విద్యార్థినీ, విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, తాహసిల్దార్ జహెద్ పాషా, ఎంపీడీవో కె. రామ్మోహనాచారి, ఎంపిఓ గోవర్ధన్, మోటివేషనల్ సీకర్లు ఆగయ్య, పురుషోత్తం, మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దబొంకూర్‌లో వానరాల బెడద

- భయాందోళనలో ప్రజలు



పెద్దబొంకూర్‌లో ఇళ్ల మధ్య కోతులు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 1 : మండలంలోని పెద్దబొంకూర్‌లో తీవ్రమైన కోతుల బెడద నెలకొంది. వారం నుంచి ఇప్పటివరకు పదుల సంఖ్యలో గ్రామ ప్రజలకు కోతుల వల్ల పలువురికి గాయాలు కాగా, ఒక మహిళ ప్రాణం పోయింది. అయినప్పటికి ఏ అధికారి కూడా కోతుల నివారణకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గ్రామంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వెళ్తున్న క్రమంలో కోతుల గుంపులు దాడులు చేస్తున్నాయి. వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్న వారిపై కోతులు దాడి చేస్తుండటంతో పనులకు వెళ్ళేందుకు తీవ్రమైనా భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోతుల బాధితులు కోరుతున్నారు.

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

కమాన్‌పూర్, ఫిబ్రవరి 1 : మండలంలోని జూలపల్లి, గుండారం గ్రామాల్లోని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవి కాలం ముగియడంతో గురువారం గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్‌లు, పంప్ ఆపరేటర్లు శాలువాతో సత్కరించారు. సర్పంచులు బొల్లపల్లి శంకర్‌గౌడ్ , ఓదెలు, ఉప సర్పంచులు పోలు దాసరి సాయికుమార్, రాచకొండ చంద్రమౌళి, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

ధర్మారం, ఫిబ్రవరి1: ధర్మారం మండలంలో గురువారం సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినందున మండలంలోని పలువురు సర్పంచ్‌లను గ్రామస్థులు ఎంపీటీసీ సభ్యులు సన్మానించారు. ధర్మారం గ్రామ సర్పంచ్ పూస్కూరి జితెందర్‌రావును వైస్‌ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ సభ్యుడు తుమ్మల రాంబాబు ఆధ్వర్యంలో పలువురు ఘనంగా సన్మానించారు. తన పదవీ కాలం ముగియడంతో ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సర్పంచ్ పూస్కూరి జితెందర్‌రావు సన్మానించారు. అదేవిదంగా బొట్లవనపర్తి గ్రామ సర్పంచ్ రెడపాక ప్రమీలశ్రీనివాస్‌ను గ్రామస్థులు పలు రాజకీయ పార్టీల నాయకులు సన్మానించారు. ఐదేళ్ల పాటు అభివృద్ధికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు లక్ష్మణ్‌బాబు, శంకర్ పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

జూలపల్లి, ఫిబ్రవరి 1 : మండలంలోని వడుకాపూర్ గ్రామ పరిధిలోగల పంట పొలాలను గురువారం వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ సంబంధిత రైతులతో కలిసి వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వరిపొలాల్లో మొగి పురుగు, మొక్కజొన్నలో కత్తెర పురుగులు పంటలను ఆశించి తీవ్రంగా నష్టం చేస్తున్నాయని వాటి నివారనకు పైపాటి మందులు పిచికారిచేసి పంటలను రక్షించుకోవాలని సూచించారు.

సీనియర్ ఆర్టిస్ట్ మృతి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1: గోదావరిఖనికి చెందిన సీనియర్ ఆర్టిస్ట్, బీజేపీ కార్యకర్త కొమిరినేని మల్హల్‌రావు(54) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆర్టిస్ మల్హల్‌రావుగా పారిశ్రామిక ప్రాంతంలో ఆయనకు గుర్తింపు పొందాడు. ఆరెస్సెస్, బీజేపీ కార్యకర్తగా సుపరిచితుడు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గురువారం తుదిశ్వాస విడిచాడు. ఆయన మృతిపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

నులి పురుగుల నివారణపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 1: నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను సూచించారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నులిపురుగుల నివారణకు సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునన్నారు. నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని, దీని పట్ల ఎవరు నిరక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులు అందించాలన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఫిబ్రవరి 12న జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1706 అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 2లక్షల 41వేల721 మంది 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 26లక్షల 5వేల 93 (10 శాతం బఫర్ స్టాక్) నులి పురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, జిల్లాలోని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. అనారోగ్య కారణాలు, వివిధ ఇతర కారణాల వల్ల మాత్రలు వేసుకొని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 19 నాడు అందించాలని, జిల్లావ్యా ప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తిస్థాయిలో విద్యార్థులు ఫిబ్రవరి 12హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, డిప్యూటీడీఎంహెచ్‌వో డాక్టర్ కృపాబాయ్, జిల్లాఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ రవి సింగ్, వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే. రంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమ్మెను జయప్రదం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 1: ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జేఏసీ నాయకుడు ఉల్లి మొగిలి పేర్కొన్నారు. గురువారం ఓసీపీ-3 సీహెచ్‌పీలో జరిగిన కాంట్రాక్టు కార్మికుల గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రామస్వామి, రాజేష్, మల్లేష్, రాయమల్లు పాల్గొన్నారు.

ఆర్జీ-1 ఏరియా 106 శాతం బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని, ఫిబ్రవరి 1: రామగుండం ఏరియా-1 గడిచిన జనవరి నెలలో 106 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించింది. ఈమేరకు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో జీఎం చింతల శ్రీనివాస్ ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఆర్జీ-1 ఏరియాకు 3,97,400 టన్నుల లక్ష్యం కాగా 4,22,639 టన్నులు(106శాతం) సాధించినట్టు తెలిపారు. ఓసీపీ-5 ప్రాజెక్టు 2,85,000 టన్నులు సాధించాలని టార్గెట్‌కు 3,48,408 టన్నులు(122 శాతం) ఉత్పత్తి జరిగినట్టు ఆయన పేర్కొన్నారు. భూగర్భ గనుల నుంచి 1,12,400 టన్నుల బొగ్గు ఉత్పత్తి 74,231 (66శాతం) ఉత్పత్తి జరిగినట్టు చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉద్యోగులు వార్షిక లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈవిలేకరుల సమావేశంలో పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఏజీఎం ఈఐడీ ఆంజనేయులు, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీబాయి, అధికారులు నాగేశ్వరరావు, డీజీఎం సివిల్ ఆంజనేయప్రసాద్, డీవైసీఎంవో కిరణ్‌రాజ్ పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఉత్పత్తి 112 శాతం..

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 1: జనవరి నెల ఆర్జీ-2 ఏరియా 112 శాతం ఉత్పత్తి జరిగినట్టు జీఎం సూర్యనారాయణ తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలను జీఎం వివరించారు. జనవరి నెల టార్గెట్ 9,02,700 టన్నులకు గాను 10,07,428 టన్నులు(112శాతం) ఉత్పత్తిసాధించినట్టు జీఎం సూర్యనారాయణ పేర్కొన్నారు. 53లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ లక్ష్యానికి 48.40 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీసి 91శాతం సాధించినట్టు జీఎం తెలిపారు. ఓసీపీ-3 టార్గెట్ 8,75,000 టన్నులకు 9,68,753 టన్నుల(111శాతం) బొగ్గు ఉత్పత్తి జరిగినట్టు తెలిపారు. వకీల్‌పల్లె గని టార్గెట్ 27,700 టన్నులకు 38,675 టన్నులు సాధించినట్టు జీఎం తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏరియాకు 76,42,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి జనవరి నెల ముగిసేవరకు 74,87,572 టన్నులు సాధించినట్టు తెలిపారు. సీహెచ్‌పీ ద్వారా రికార్డు స్థాయిలో 217 రేకుల బొగ్గు రవాణా జరిగిందని, రికార్డు స్థాయి బొగ్గు రవాణాకు కృషిచేసిన సీహెచ్‌పీ ఉద్యోగులకు జీఎం అభినందనలు తెలిపారు. ఈనెల5నుంచి 11తేదీ వరకు మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సభ్యులు గనులను సందర్శించి ఉత్పత్తి పెరుగుదలకు అవసరమైన సూచనలు, సలహాలను ఉద్యోగుల నుంచి తీసుకోనున్నట్టు జీఎం సూర్యనారాయణ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అధికారులు శ్రీనివాసరెడ్డి, బచ్చ రవీందర్, రాజేంద్రప్రసాద్, ధనుంజయ పాల్గొన్నారు.

ఆర్జీ-3లో 113 శాతం ఉత్పత్తి

రామగిరి, ఫిబ్రవరి 1: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో 113 శాతం, ఏపీఏ డివిజన్ పరిధిలో 120శాతం ఉత్పత్తిని సాధించినట్లు గురువారం అధికారులు వెల్లడించారు. ఆర్జీ-3 ఏరియాకు జనవరి మాసాంతానికి నిర్దేశించిన 5.70 లక్షల టన్నులకు 6.42 లక్షల టన్నులు సాధించి 113 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు వెల్లడించారు. అదే విధంగా అడ్రియాల ప్రాజెక్టు ఏరియాకు నిర్ధేశించిన 1.49 లక్షలకు 1.79లక్షల టన్నులు సాధించి 120శాతం నిలిచింది. భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలకు సమష్టి కృషి చేయాల్సిందిగా అధికారులు కోరారు.

కుష్ఠువ్యాధిపై అవగాహన

ఎలిగేడు, ఫిబ్రవరి 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు కుష్ఠువ్యాధిపై పీహెచ్‌సీ వైద్యులు నిస్క్రిష్టాన అవగాహన కల్పించారు. శరీరంలో వచ్చే మార్పులను గ్రహించి తెల్ల మచ్చలు ఏర్పడితే స్పర్శ లేకుంటే సంబంధిత వైద్యులను సంప్రదించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం గంద్ర దేవేందర్‌రావు, హెల్త్ ఆఫీసర్ విజేంద ర్‌రాజు, హెల్త్ సిబ్బంది రాజేశ్వరిదేవి, లక్ష్మణ్, నాగమణి, ఎఎన్ఎం, ఆశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎలిగేడు, ఫిబ్రవరి 1: ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తన స్వగృహంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ నాయకత్వం కలిసి సమస్యలపై వినతిపత్రంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, తాండ్ర అంజి, ఎండి.రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాళ్ల లచ్చయ్య, వివిద మండలాల నాయకులు కప్పంపల్లి దేవేందర్, నగేష్, సంపత్, లక్ష్మణ్, నాగయ్య, నరేష్, శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బసంత్‌నగర్ పోలీసుల ఔదార్యం

పాలకుర్తి, ఫిబ్రవరి1: మండలంలోని బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పారిశుద్య కార్మికురాలుగా పనులు చేస్తున్న కోమలికి ఇటీవల పక్షవాతం రావడంతో ఆమె కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న ఎస్సై సుల్వ వెంకటేష్ గురువారం ఆమె వైద్యఖర్చుల కొరకు 5 వేలు,సిబ్బంది 8 వేలు మొత్తం 13 వేల రూపాయలను కోమలి కుమారుడు సమ్మయ్యకు అందజేసి తమ ఔదార్యం చాటుకున్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

రామగిరి, ఫిబ్రవరి 1: మండలంలోని సెంటినరీకాలనీకి చెందిన బుజ్జి అనే మహిళ ప్రమాదంలో గాయపడగా గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.3వేల నగదుతో పాటు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మోల్మామూరిశ్రీనివాస్, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంటవెంకటరమణరెడ్డి, గడ్డం శ్రావణ్, బెల్లంజ్యోతి, శ్రీనివాస్, తీగల శ్రీధర్, మారుతీ, తదితరులు పాల్గోన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

మంథనిరూరల్, ఫిబ్రవరి 1: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వరి పంటకు కాండం తొలుచు పురుగు వలన పంటల నష్టం జరుతుండటంతో గురువారం ఏవో శ్రీకాంత్ పంట పొలాలను పరిశీలించారు. కాండం తొలుచు పురుగు నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను రైతులకు తెలియజేశారు. ఆయన వెంట ఏఈవో మధూకర్, శివ ఉన్నారు.

ఎస్ఐకి సన్మానం

జూలపల్లి, ఫిబ్రవరి 1: జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ ఇటీవల జరిగిన రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులచే ఉత్తమ పోలీస్ సేవా పురస్కార్ అవార్డును అందుకున్నారు. కాగా మండల కాంగ్రెస్‌పార్టి నాయకులు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటకృష్ణను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకలు మానుమండ్ల శ్రీనివాస్, రాజేశ్వర్‌రెడ్డి, కోరెపు సంపత్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

ఓదెల, ఫిబ్రవరి 1 : మండలంలోని శానగొండకు చెందిన మాజీ సర్పంచ్ బొమ్మ చంద్రయ్య(78) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. 2001లో శానగొండ సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొందాడు. అప్పుడు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై ఐదు ఏళ్ల గ్రామానికి, సర్పంచులకు సేవలు అందించాడు. టీడీపీలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్న చంద్రయ్య సర్పంచిగా గెలుపొందిన తర్వాత అప్పటి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరి సహచరునిగా కొనసాగారు.

సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్‌గా స్వామిరెడ్డి ఎన్నిక



కొలనూర్‌లో వన దేవతలను దర్శించుకుంటున్న నిర్వహణ కమిటీ

ఓదెల, ఫిబ్రవరి 1: మండలంలోని కొలనూర్ గుట్టల్లో ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా దేవిడి స్వామిరెడ్డిని నియమిస్తూ దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కమిటీ సభ్యులుగా కొలనూర్‌కు చెందిన ఆరుగురు, హరిపురంకు చెందిన ఒకరితో కమిటీని ఎన్నిక చేశారు. వైస్ చైర్మన్‌గా కోల్లూరి రాంచంద్రం, సభ్యులుగా కొలిపాక వెంకటేష్, సామ రాజేందర్, భైరి సంతోష్, మధ్యల సాయి శృతి, దొడ్డే నరేష్ తుమ్మల సదయ్య ఎన్నికయ్యారు.

జాతర ప్రాంతాన్ని గురువారం జాతర నిర్వాహక కమిటీ సందర్శించి గద్దెలను దర్శించుకున్నారు. ఈనెల చివరి వారంలో మనదేవతల జాతర ఉన్నందున ఇప్పటినుంచే మరమ్మతుల పనులు చేపట్టారు. ఆ ప్రాంతంలోని ముళ్ళపొదలు, చెత్తను వృధా మొక్కలను తొలగించే పనులను చేపట్టారు. అనంతరం జాతర కమిటీతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించి మొక్కలు తీసుకున్నారు.

'కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు'

కమాన్‌పూర్, ఫిబ్రవరి 1: కాంగ్రెస్ పాలనను విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దొరల పాలనకు చరమగీతం పాడారన్నారు. ప్రజా పాలన పేరిట అర్హులైన వారందరికీ పథకాలు అందేలా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు చొప్పరి శేఖర్, కోట్నాల శ్రీనివాస్, బాద్రపు శంకర్, కొంతం శ్రీనివాస్, ఇరుగురాల శేఖర్, ఇరుగురాల కుమార్, కొమురయ్య, మొండయ్య, మామిడి రాజు, నిరంజన్, హరీస్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనుల శిలాఫలంపై ప్రోటోకాల్ వివాదం

రామగిరి, ఫిబ్రవరి1: మండలంలోని నాగేపల్లిలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శిలాఫలాకాలపై ప్రోటోకాల్ వివాదానికి తెరతీసింది. నాగేపల్లిలో 2023 సంవత్సరంలో సైడ్ డ్రెయిన్, కల్వర్టులు ఎస్సీ కమ్యూనిటీహాల్ నిర్మాణం 2019 సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న నూతన పంచాయతీ భవనాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు.

శిలాఫలకంపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ముద్రించిన శిలాఫలకాలను ఏర్పాటు చేశారని ఆరోపిం చారు. గ్రామంలోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంపై ప్రోటోకాల్‌ను విస్మరించి ఐటీ మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబు పేరును ఎమ్మెల్యేగా మాత్రమే ముద్రించి ఉంచడంపై ఎంపీపీ ఆరెల్లిదేవక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీకి ఫిర్యాదు చేశారు.

బిరుదు రాజమల్లును పరామర్శించిన నాయకులు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 1 : హైదరాబాదులోని మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లును బుధవారం పలువురు నాయకులు కలిసి పరామర్శించారు. రాజమల్లును కలిసిన వారిలో సుల్తానాబాద్ మాజీ సింగిల్‌విండో చైర్మన్ ఆకుల నరసయ్య పటేల్, పెద్దపెల్లి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, నాయకులు కందుకూరి ప్రకాష్ రావు(పెద్దన్న), దూడం అంజయ్య పలువురు ఉన్నారు.

దళిత బంధును కొనసాగించండి

ఓదెల, ఫిబ్రవరి 1: గత ప్రభుత్వం దళితులకు అమలు చేసిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి లబ్ధిదారులను ఆదుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోడం స్వామి కోరారు. ఎంపికైన లబ్ధిదారులంతా అమలు కోసం ఎదురు చూస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా దళిత బంధును వర్తింపజేసి ఆదుకోవాలని స్వామి ప్రభుత్వాన్ని కోరారు.